# జగ్గయ్యపేట మండలంలో 36 మందికి రూ.13,50,200 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు స్వయంగా అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)





**ఎన్టీఆర్ డిస్టిక్ వార్తలు ప్రతినిధి ఏప్రిల్ 7** జగ్గయ్యపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అనారోగ్య కారణాల వల్ల ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ భారీగా ఖర్చులు అయ్యాయి. ఈ నేపథ్యంలో వారు తమ మెడికల్ బిల్లులను స్థానిక నాయకుల ద్వారా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకురాగా, తాతయ్య వెంటనే స్పందించారు.బాధితుల పట్ల మానవత్వంతో స్పందించిన ఎమ్మెల్యే , వారి సమస్యను గమనించి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా ఆర్థిక సాయం పొందేందుకు సిఫార్సు చేశారు. తాతయ్య చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన మొత్తం రూ.13,50,200 విలువైన చెక్కులను ఈరోజు జగ్గయ్యపేట మండలంలోని 36 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే నివాసంలో స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఆర్థిక భారం తగ్గిస్తూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలు ఇలాంటి ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమకు ఆర్థికంగా ఎంతో ఉపశమనం కలిగిందని తెలిపారు. ఈ సహాయం అందించడంలో చొరవ చూపిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీ రంగాపురం రాఘవేంద్ర, కొఠారు సత్యనారాయణ ప్రసాద్, కట్టా వెంకట నరసింహారావు, యానాల గోపీచంద్, గడ్డం హుస్సేన్, మల్లెల కొండయ్య, చుంచు రమేష్, సయ్యద్ భాష, దర్శి విజయ నరసింహారావు, పసుపులేటి శ్రీనివాసరావు, శివ నాయక్, గుమ్మ వెంకటేష్, గండు కిషోర్, గుమ్మ మధు, బండి వంశీ, గుగులోతు పెద్ద రవి, బొప్పాల మనోజ్, మూడు రాంబాబు, గుగులోతు హుస్సేన్, ఇమ్మడి వెంకట్, గుడారు నాగార్జున, ఆవుల సాయి,అత్తులూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో అమేసియా స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం





**ఎన్టీఆర్ డిస్టిక్ వార్తలు ప్రతినిధి ఏప్రిల్ 7** జగ్గయ్యపేట బస్ స్టేషన్ వద్ద అమేసియా స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఈ రోజు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గయ్యపేటఈ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రాజు హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ రాజు మాట్లాడుతూ, అమేసియా స్పోర్ట్స్ క్లబ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తరించాలని సూచించారు. అలాగే స్థానిక యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు ఇలాంటి వేదికలు ఎంతో అవసరమని తెలిపారు.అనంతరం అమేసియా స్పోర్ట్స్ క్లబ్ డైరెక్టర్ మురారి భాస్కర్ మాట్లాడుతూ, జగ్గయ్యపేటలో తొలిసారిగా ఫ్రాంచైజ్ ఆధారిత క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ లీగ్ ద్వారా స్థానిక ప్రతిభకు మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.అలాగే ఆసక్తి గల క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని, స్థానిక వ్యాపారవేత్తలు ఫ్రాంచైజ్‌లను స్వీకరించి తమ వ్యాపార అభివృద్ధికి తోడ్పడడంతో పాటు క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అమేసియా స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అమరావతి రాజధాని మద్దతుగా పెనుగంచిప్రోలు గ్రామ తెలుగు మహిళల ఆనందోత్సవాలు



**ఎన్టీఆర్ డిస్టిక్ వార్తలు ప్రతినిధి ఏప్రిల్ 7** పెనుగంచిప్రోలు గ్రామంలోని ఈ రోజున తూర్పు బజారు గాంధీ సెంటర్ నందు తెలుగు మహిళలు అమరావతి మద్దతుగా పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందడంతో ఈరోజు తెలుగు మహిళలు గింజుపల్లి శ్రీదేవి పెద్ది సుజాత నల్లపునేని సుజాత కోడె క్రాంతి పాకాలపాటి అనసూయ కూచితేజ స్వయంగా వేసిన ముగ్గులతో జై అమరావతి అని రైతే రాజు అని ముగ్గులతో రాసి పూలతో అలంకరించి కొవ్వొత్తులు వెలిగించి సంబరాలు నిర్వహించినారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ స్వీట్ పంచినారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య మాజీ జెడ్పిటిసిలు గింజపల్లి శ్రీదేవి గజ్జి కృష్ణమూర్తి సొసైటీ అధ్యక్షులు కర్ల వెంకట నారాయణ మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు ఉత్సవ కమిటీ సభ్యులు చుంచు రమేష్ బాబు జిల్లా బిజెపి నాయకురాలు ఉత్సవ కమిటీ మెంబర్ కల్లూరి శ్రీవాణి ఉత్సవ కమిటీ మెంబర్లు ముండ్లపాటి జోత్స్న తమ్మారపు గోపి నీటి సంఘం అధ్యక్షులు యనమదల నరసింహారావు నల్లపునేని తిరుపతిరావు హై స్కూల్ కమిటీ చైర్మన్ సముద్రాల రామారావు మాజీ ఎంపీటీసీ కాకాని బ్రహ్మశ్రీ గ్రామ తెదేపా పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్ బాబు మాజీ తెదేపా అధ్యక్షులు నల్లపునేని కొండ కర్లహరి జనసేన నాయకులు తన్నీరు గోపీచంద్ తెదేపా నాయకులు కంభం చిరంజీవి గజ్జి శివ చేని కొండబాబు గింజుపల్లి అరుణమ్మ కోయ త్రివేణి చేని నాగమణి కోట సుధారాణి హుస్సేనమ్మ కనపర్తి రమాదేవి తదితరులు పాల్గొన్నారు. తెలుగు మహిళలను అభినందించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య పెనుగంచిప్రోలు గ్రామంలో తెలుగు మహిళలు గింజపల్లి సుజాత పెద్ది సుజాత, పాకాల పార్టీ అనసూయ, కోడె క్రాంతి, కూచితేజ ప్రత్యేకంగా అభినందించారు తక్కువ సమయంలో జై అమరావతి మరియు రైతే రాజు నాగలి పట్టుకున్న రైతు ముగ్గును చాలా చక్కగా వేసినందుకు ఆయన ప్రత్యేకంగా అభినందించినారు.

# భాష్యం-2 పాఠశాలలో (NASO ) నాసో నేషనల్ అస్ట్రోనమి సైన్స్ ఒలంపియాడ్ కాంపిటీటిషన్

## ఎమ్మెల్యే చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్ అందించారు



**వార్తలు ఆదోని ప్రతినిధి;**భాష్యం చైర్మన్ రామకృష్ణ ఆదోని భాష్యం టు పాఠశాలలో జూ మేడమ్ అయినటువంటి మాచాని కవిత ఆద్యంలో భాష్యం పాఠశాలలో (NASO ) నాసో అంటే నేషనల్ అస్ట్రోనమి సైన్స్ ఒలంపియాడ్ కాంపిటీటివ్ ఎగ్జామ్ కండక్ట్ చేయడం జరిగింది. నాసో లెవెల్ 2 లో సెలెక్ట్ అవ్వడం జరిగింది. ఆ విద్యార్థుల పేరు 1. పని రాజు ఆరవ తరగతి 2. మహమ్మద్ జవాద్.3 ఉదయ్ కుమార్ వీళ్ళిద్దరూ తొమ్మిదవ తరగతి చదువుతున్నారు ముగ్గురు నా షోలో సెలెక్ట్ అవ్వడం జరిగింది ఎమ్మెల్యే చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అండ్ సర్టిఫికెట్ అప్రిసేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సార్ నా షో స్టేట్ లెవెల్ కండక్ట్ చేయడం అలాగే పిల్లవాళ్ళ భవిష్యత్తు గురించి ఆలోచించి భాష్యం మేనేజ్మెంట్ గొప్ప నిర్ణయం తీసుకోవడం జరిగింది నా షో అంటే నేషనల్ అస్ట్రోనమి సైన్స్ ఒలంపియాడ్ ఎగ్జామ్ చాలా లెవెల్ టు లో చాలా కష్టంగా ఉంటుంది. భాష్యం విద్యార్థులు లెవెల్ 2లో సెలెక్ట్ అవ్వడం చాలా గర్వకారణంగా ఉందని చెప్పడం జరిగింది. ఎమ్మెల్యే సార్ గారికి పూల మాల శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. భాష్యం ప్రిన్సిపల్ రవి ప్రకాష మాట్లాడుతూ టీచర్స్ ప్రోత్సహంతో ఎటువంటి విజయాన్ని కూడా సాధించగలరని విద్యార్థులకు నమ్మకం ఏర్పడుతుందని చెప్పడం జరిగింది.అని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవి ప్రకాష్ తో పాటు వైస్ ప్రిన్సిపల్ అంజి, HM మహేశ్వరి, వినోద్ కాంపిటీటివ్ ఇంచార్జ్ నాగరాజ్ ఉపాధ్యాయుల బృందం పాల్గొనడం జరిగింది.

# ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ను కలిసిన బార్ అసోసియేషన్ నాయకులు

## --- బార్ అసోసియేషన్ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చిన ఎంపీ చిన్ని





**ఎన్టీఆర్ డిస్టిక్ వార్తలు ప్రతినిధి ఏప్రిల్ 7** విజయవాడ నగరంలో బార్ అసోసియేషన్ నాయకులు విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని)ని గురునానక్ కాలనీలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులుగా అత్యధిక మెజారిటీతో ఎన్నికైన సీనియర్ న్యాయవాది చలసాని అజయ్ కుమార్ నేతృత్వంలో విజయవాడ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్ష కార్యదర్శులు వి లక్ష్మీనారాయణ, వీ కిరణ్ కుమార్, గవర్నింగ్ బాడీ సభ్యులు పలువురు ఎంపీ ని కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని ఇటీవల జరిగిన ఎన్నికలలో స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు గా అత్యధిక మెజారిటీతో గెలిచిన చలసాని అజయ్ కుమార్ తో పాటుగా విజయవాడ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని అభినందించారు. విజయవాడ బార్ అసోసియేషన్ తరపున ఎంపీ కేశినేని చిన్ని ను అసోసియేషన్ ప్రతినిధులు సత్కరించారు. విజయవాడ బార్ అసోసియేషన్ సమస్యలను ఎంపీ కేశినేని చిన్నికి అసోసియేషన్ నూతన అధ్యక్ష కార్యదర్శులు వివరించారు. బార్ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, త్వరలోనే ఎంపీ ఫండ్స్ నుంచి నిధులను విడుదల చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. న్యాయవాదులు తెలిపిన కొన్ని సమస్యలు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉండటంతో ఆయా సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎంపీ కేశినేని శివనాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు యెర్నేని వేదవ్యాస్, పిళ్ళ శ్రీనివాసరావు, బి. లెనిన్, ముష్టి శ్రీకాంత్, జి రమా తేజ, కె . ఇందిరా, ఇ. ఉషాజ్యోతి, వి. పద్మజ, చాట్ల రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

# తలకోన సిద్దేశ్వర స్వామి దేవస్థానం కు నిత్యాన్నదానానికి సరుకులు వితరణ



**తలకోన, వార్తలు.07** తలకోన సిద్దేశ్వరస్వామి దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న నిత్య అన్నదానంకు పులిగొన్న పల్లికి చెందిన కుంభ వెంకట సిద్ధులు సాయిబాబా గుడి తరపున 15 వేల రూపాయలు విలువగల నిత్యవసర సరుకులను ఆలయ కార్య నిర్వహణ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ అధికారి మాట్లాడుతూ పులిగోను పల్లెకు చెందిన వెంకట సిద్ధులు తరపున ప్రతినెల నిత్యవసర సరుకులు అందజేస్తున్నారని ఆయన తెలిపారు.

# భూసమస్యపై పిర్యాదు మేరకు ఎస్సీ కమిషన్ విచారణ

## వీర్లగునపాడులో పర్యటించిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్లు డాక్టర్ శ్రీపతి బాబు, పాకనాటి గౌతమ్ రాజు





**గూడూరు (వార్తలు):**తమకు న్యాయం చేయాలని కోరుతూ కొందరు ఎస్సీ కమిషన్ ను ఆశ్రయించడంతో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్లు డాక్టర్ శ్రీపతి బాబు, పాకనాటి గౌతమ్ రాజు తదితరులు తిరుపతి జిల్లా ఓజిలి మండలం వీర్లగునపాడు గ్రామసర్వే నెంబరు 74 లో నెలకొన్న భూసమస్య పై మంగళవారం పర్యటించి స్వయంగా స్థానిక సంబంధిత అధికారులతో కలసి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ శ్రీపతి బాబు మీడియాతో మాట్లాడుతూ ధనుంజయ్య, వెంకటరమణయ్య అనే ఇద్దరు వ్యక్తులు న్యాయం చేయాలని కోరుతూ ఎస్సీ కమిషన్ ను ఆశ్రయించడం జరిగిందని, ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ వారి అర్జీలను పరిశీలించి, ఆయన ఆదేశాల మేరకు ఫీల్డ్ విజిట్ కు రావడం జరిగిందన్నారు. ఈ గ్రామం నుండి పలు వినతులు వచ్చాయన్నారు.ఈ ప్రాంతంలో భూఆక్రమణలు జరుగుతున్నాయని, భూస్వాములే మళ్ళీ మళ్ళీ ఆక్రమించుకుని సాగుచేస్తున్నారని, ఎస్సీలకు ఎటువంటి అసైన్మెంట్ పట్టాలు లేకపోవడం కూడా వాళ్ళు తెలియజేశారని మా దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. ఎస్సీ కమిషన్ చైర్మన్ కు తెలియజేసిన అనంతరం తిరుపతి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన వివరించారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ పాకనాటి గౌతమ్ రాజు మీడియాతో మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు వివరించిన రెవెన్యూ రికార్డుల వివరాలు, అర్జీదారులు చెప్పిన విషయాలను విశ్లేషించి ఒక నివేదికను ఎస్సీ కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. ఎస్సీ కమిషన్ ను ఆశ్రయించిన బాధితుడు ధనుంజయ్య మాట్లాడుతూ 1997 సంవత్సరంలో తనకు 5 ఎకరాలు, తన సోదరుడు అయిన వెంకటరమణయ్య కు ఒక ఎకరా 32 సెంట్లు అప్పటి రెవెన్యూ శాఖ అధికారులు పట్టా ఇచ్చి ఉన్నారని తెలిపారు. కానీ గత 20 ఏళ్లుగా ఆన్ లైన్ రికార్డుల్లో చేర్చమని కోరుతున్నా ఫలితం లేకపోయిందన్నారు. 2025 ఏడాదిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజీఆర్ఎస్) లో మా సమస్యను నివేదించగా, క్షేత్రస్థాయి అధికారులు దానికి సరైన పరిష్కారం చూపకుండా సరిగా ఎండార్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో దీనిపై అసంతృప్తి చెందిన తాము నేరుగా ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ (సిసిఎల్ఏ) కు ఫిర్యాదు చేయగా విచారణలో తహసీల్దార్, వీఆర్వో ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారని చెప్పారు. ఈ నేపథ్యంలో న్యాయం చేయాలని కోరుతూ ఎస్సీ కమిషన్ ను ఆశ్రయించామని, రికార్డులలో చేర్చి పట్టాదారు, పాస్ బుక్ లు మంజూరు చేసి న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ పరిశీలనలో డీఎస్పీ చెంచుబాబు, ఓజిలి మండల తహసీల్దార్ మధుసూదన్ రాజు, ఎస్సై శ్రీకాంత్, పలువురు రెవిన్యూ సిబ్బంది వున్నారు. అసలు ఈ భూవివాదం సంబంధించి అధికారులు సస్పెండ్ అయిన తీరును వివరాల్లోకి వెళితే..గత ఏడాది పీజీఆర్ఎస్ లో వేసిన పిటిషన్‌కు సంబంధించి అధికారులను తప్పుదోవ పట్టించిన ఓజిలి తహసిల్దారు పద్మావతి, వీఆర్వో డిల్లయ్య సస్పెండయ్యారు. ఓజిలి మండలం వీర్లగునపాడు గ్రామసర్వే నెంబరు 74 లో ధనంజయ, వెంకటరమణయ్య తమ భూములను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పీజీఆర్ఎస్ లో పిటిషన్ ఇచ్చారు. ఆ భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా, పిటిషన్ తిరస్కరించకుండా తహసీల్దారు పద్మావతి ఎండార్స్‌మెంట్ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో ఆ భూమి సరిగా తనిఖీ చేయలేదని అధికారులు సీరియస్ అయ్యారు. దీనికితోడు వీర్లగునపాడు వీఆర్వో డిల్లయ్య సదరు సర్వే నెంబరులో భూమి బోగస్ అని, అక్రమంగా నమోదైందని జనవరిలో నివేదిక ఇచ్చారు. మళ్లీ జూన్‌లో ఆ భూమి వారి స్వాధీనంలో ఉందని, మూడోసారి అక్టోబరులో ఈ ఎంట్రీలు అక్రమంగా ఉన్నాయని, అర్జీదారుల స్వాధీనంలో కాకుండా భూమి ఖాళీగా ఉందంటూ, ఇలా మూడుసార్లు విరుద్ధమైన నివేదికలు ఇచ్చారు. దీనిపై సీసీఎల్ఏ కమిషనర్ జయలక్ష్మి ఆ సమయంలో విచారణకు ఆదేశించారు. ఈ క్రమంలో తహసీల్దారు పద్మావతిని సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీచేశారు. వీఆర్వోపైనా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేశ్వర్‌ను ఆదేశించగా, ఆయనను కూడా అప్పట్లో సస్పెండ్ చేశారు. ఆ తర్వాత ప్రస్తుతం ఓజిలి మండలం తహసీల్దార్ గా మధుసూధన్ రాజు విధులు నిర్వహిస్తున్నారు. ఇలా ఈ భూమికి సంబంధించి వివాదం కాస్త చివరికి బాధితులు న్యాయం చేయాలని కోరుతూ ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకెళ్ళడంతో ఎస్సీ కమిషన్ క్షేత్ర స్థాయిలో విచారిస్తూ తగిన చర్యలు చేపట్టింది.

# కె కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఏ - గ్రేడ్



**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి7:**స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఏ - గ్రేడ్ లభించిందని ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు గారు తెలిపారు. మంగళవారం ఈ విద్యా సంవత్సరం 2025-26 సంబంధించి కళాశాలలో గల సౌకర్యాలను మరియు అన్ని విభాగాల రికార్డులను అకడమిక్ ఆడిట్ నిర్వహించడం జరిగింది. నారాయణపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన తెలుగు అధ్యాపకులు డాక్టర్ కొండా రవి గారు మరియు తణుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన జువాలజీ అధ్యాపకులు డాక్టర్ కె.నాగభూషణ్ రెడ్డి గారు ఆడిట్ నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేశారని,ఏ - గ్రేడ్ ప్రధానం చేశారని ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు గారు తెలిపారు. ఐ క్యూ ఎ సి కో-ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, ఇతర అధ్యాపక సిబ్బంది ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, బి రాజు ధారావతు మల్లేష్, పి ఏడుకొండలు, ఎం విజయ కృష్ణ తో పాటు అధ్యాపకేతర సి సిబ్బంది జి చంద్రమోహన్, జె అన్నపూర్ణమ్మ, ఆర్ కుమార్ రాజా పాల్గొన్నారు.

# చిల్లకూరు మండలం తహసీల్దార్ గా గోపినాథ్ రెడ్డి



**గూడూరు (వార్తలు)** నెల్లూరు జిల్లా చిల్లకూరు మండల నూతన తహసిల్దార్ గా పెళ్లూరు గోపీనాథ్ రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు విధులు నిర్వహించిన తహసీల్దార్ శ్రీనివాసులు రెండు నెలలు క్రితం పదవీ విరమణ పొందిన నేపథ్యంలో సూళ్లూరుపేట తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న గోపీనాథ్ రెడ్డి చిల్లకూరు మండలానికి బదిలీపై ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వీఆర్వో ల సంఘం నాయకులు రమణయ్యతో పాటు పలువురు వీఆర్వో లు, కార్యాలయ సిబ్బంది ఆయనను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, మండలంలో నెలకొన్న భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రణాళికాబద్ధంగా పనిచేసి పరిష్కరిస్తామని తహసీల్దార్ గోపినాథ్ రెడ్డి అన్నారు.

